క్లుప్తంగా

గడ్డివాము దగ్ధం



ముద్దనూరు : మండలంలోని ఉప్పలూరు గ్రామంలో గడ్డివాము దగ్ధమైంది. బాధిత రైతు జగదీశ్వరరెడ్డి సమాచారం మేరకు గ్రామంలో ఆదివారం తెల్లవారుజామున గాలికి నిప్పుర వ్వలు గడ్డివాముపై పడటంతో మంటలు చెల రేగాయి. జమ్మలమడుగు నుంచి అగ్నిమాపక యంత్రం వచ్చి మంటలనార్పివేశారు. ఈ ప్రమాదంలో సుమారు రూ.50 వేలు నష్టం వాటిల్లినట్లు బాధితుడు తెలిపారు.

ఇంటర్ దరఖాస్తుకు గడువు పెంపు

పెద్దముడియం : పెద్దపసుపుల గ్రామంలోని కస్తూర్బా విద్యాలయంలో ఇంటర్ ఫస్టియర్, సెకండియర్‌లలో ప్రవేశాలకు సంబంధించి దరఖాస్తు గడువు విద్యాశాఖ ఈనెల 12వ తేదీ వరకు పొడిగించినట్లు ప్రిన్సిపాల్ మౌనిక ఆది వారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు మార్చి 22 నుంచి ఈనెల 11వరకు నిర్దేశం చగా.. ప్రస్తుతం ఈనెల 21వ తేదీ వరకు పెం చుతూ ఉత్తర్వులు విడుదల చేసిందన్నారు.

వ్యక్తిపై దాడి



గాయపడిన బాలు

పులివెందుల రూరల్ : పట్టణంలోని అంబక పల్లె రోడ్డు పాల్‌రెడ్డి ఫంక్షన్‌హాల్ సమీపంలో ఉన్న బాలు అనే వ్యక్తిపై సుధీర్ దాడిచేసి గాయ పరిచాడు. పోలీసుల కథనం మేరకు.. అరటి కాయల డబ్బులకు సంబంధించి బాలు సుధీ ర్‌కు రూ.50వేలు బాకీ ఉన్నాడు. ఎన్నిసార్లు అడిగినా డబ్బులు ఇవ్వలేదని సుధీర్ బాలుపై దాడిచేసి గాయపరిచాడు. దీంతో బాధితుడు ఆదివారం పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

ఘనంగా ముద్దల పండుగ



కొత్తగిరియంపల్లెలో విందుకు హాజరైన మాజీ ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి

పెండ్లిమర్రి : మండలంలోని వెల్లటూరు, రెడ్డిపల్లె, శవాస్యన్‌పల్లె, కొత్తగిరియంపల్లె, పెండ్లిమర్రి, దాసరిపల్లె, చెర్లోపల్లె తదితర గ్రామాల్లో ప్రజలు ఆదివారం ముద్దల పండు గను ఘనంగా జరుపుకున్నారు. ముందుగా గ్రామదేవతలు గంగమ్మ, అంకాలమ్మలకు భక్తులు పూజలు చేసి ఇళ్ళల్లో చల్లముద్దలు ఏర్పాటు చేసుకుని జంతువులను బలి ఇచ్చి విందు భోజనాలు చేశారు. కొత్తగిరియంపల్లె, చిన్నదాసరిపల్లెలో వైఎస్సార్‌సీపీ నాయకులు, సుబ్బిరెడ్డి, నాగసుబ్బారెడ్డి, నాగమల్లారెడ్డిలు ఏర్పాటు చేసిన విందుకు మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు పి.రవీంద్రనాథ్‌రెడ్డి హాజరైయ్యారు. కార్యక్రమంలో మాజీ పాలతల చైర్మన్ నాగమల్లారెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు సురేంద్రారెడ్డి పాల్గొన్నారు.

ఫోన్ చేయండి.. సమస్య పరిష్కరించుకోండి

కడప కార్పొరేషన్: వేసవి కాలంలో విద్యుత్ సమస్యలు పరిష్కరించేందుకు విద్యుత్ శాఖ చర్యలు చేపట్టింది. ఈ మేరకు 24 గంటలు పని చేసేలా వారి సిబ్బందికి ఆదేశాలు జారీ చేసింది. సమస్యలపై ఎవరైనా ఫోన్ చేస్తే వెంటనే స్పందించి పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నారు. కడప డివిజన్ పరిధిలో సబ్ స్టేషన్ల వారీగా ఆయా ప్రాంతాలవారు కింద కనబరిచిన ఫోన్ నెంబర్లకు కాల్ చేసి తమ సమస్యలు పరిష్కరించుకోవచ్చని ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ హరిసేవ్యా నాయక్ తెలిపారు.

పెండ్లిమర్రి: పెండ్లిమర్రి, మిట్టమీదపల్లె, యల్లటూరు, దర్బార్‌పేట, సంగటిపల్లె, వైవీయూ, గంగనపల్లె, పగడాలపల్లె, రామరాజుపల్లె, ఏనుగువారిపల్లె ప్రాంతాలు. ఫోన్‌నంబర్-9490615146

చింతకొమ్మదిన్నె: సీకే దిన్నె, ఊటుకూరు, బుగ్గలేటిపల్లె, ఆజాద్‌నగర్, చెర్లోపల్లి, మూలవంక, కొలుములపల్లె, అప్పరాజుపల్లె, క్రిష్ణాపురం, గోర్లపల్లె, రసూల్‌పల్లె ప్రాంతాలు. ఫోన్ చేయాల్సిన నంబర్- 9490615138(మూలవంక సబ్‌స్టేషన్).

రూరల్-2(డీఈ -9490618812)

చెన్నూరు: ఉప్పర పల్లె, రామనపల్లె, శివాల పల్లె, కొక్కిరాయపల్లె, చెన్నూరు, ఆలంఖాన్ పల్లె, శాటిలైట్ సిటీ, రూకవారిపల్లె, కనపర్తి ప్రాంతాలు. ఫోన్ చేయాల్సిన నంబర్-9490615141

వల్లూరు: వల్లూరు, తోళ్ల గంగన పల్లె, లేబాక, పెద్దపుత్త, దుగ్గాయపల్లె, తప్పెట్ల, పైడికాల్వ, మాచునూరు, మిట్టపల్లె, గోటూరు ప్రాంతాలు. ఫోన్ చేయాల్సిన నంబర్ -7416660427

నంది మండలం: నందిమండలం, కొత్తూరు, సోగలపల్లె, తుమ్మలూరు, కారపురెడ్డిపల్లె, చీమలపెంట, ఉలవలపల్లె, బాలయ్యగారి పల్లె, తువ్వపల్లె, గొందిపల్లె ప్రాంతాలు. ఫోన్‌నెంబర్: 9490615147

రహదారులే కల్లాలు..

- ధాన్యాన్ని ఆరబోసుకునేందుకు వసతులు శూన్యం
- దీనావస్థలో రైతులు

ఎర్రగుంట్ల : రైతులు పండించిన ధాన్యాన్ని ఆరబోసేందుకు వసతులు లేకపోవడంతో రహదారులే కల్లాలుగా మారాయి. మండల పరిధిలోని కలమల్ల, చిన్నదండ్లూరు, ఇల్లూరు, మాలెపాడు గ్రామాలలో అత్యధికంగా వరి పంటను సాగు చేస్తారు. పండిన పంటను ఆరబోసేందుకు ప్రత్యేక వసతులు లేకపోవడంతో ఆర్టీపీపీ-ప్రొద్దుటూరు రహదారిపై వరి ధాన్యంను రైతుల ఆరబోసుకుంటున్నారు. ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో విక్రయించేందుకు తేమ 17 శాతం లోపు ఉండాలనే నిబంధన ఉంది. దీని వల్ల రైతులు తమ ధాన్యాన్ని ఆరబోయ్యాలిన పరిస్థితి ఏర్పడింది. అయితే మండల పరిధిలో ఎక్కడా కూడా ధాన్యాన్ని ఆరబోసుకునేందుకు అధికారులు కల్లాలను ఏర్పాటు చేయలేదు. దీంతో అన్నదాతలు తాము కొసిన ధాన్యం విధిలేక ప్రమాదం పొంచి ఉందని తెలిసినా తప్పనిసరి పరిస్థితుల్లో ధాన్యం రాశులను ఆరోబోసుకుంటున్నారు. పచ్చి ధాన్యాన్ని అమ్మబోతే పుట్టికి 100 నుంచి 200 కిలోలు అదనగా ఇవ్వాలని మిల్లర్లు డిమాండ్ చేస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో కొందరు రైతులు రహదారులపై ఆరబోసుకుని అలానే అమ్ముకుంటున్నారు. 24 గంటల్లో రైతుల బ్యాంకు ఖాతాల్లో నగదు జమ చేస్తున్నామన్న పాలకులు అధికారులు పత్త లేకపోవడంతో రైతులు ధాన్నాన్ని రహదారిపై ఆరబోసి పడిగాపులు కాయాల్సిన దుస్థితిలో ఉన్నామని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కల్లాలతో పాటు గోదాములను సైతం అందుబాటులోకి తెచ్చి అన్నదాతను ఆదుకోవాల్సిన అవసరం ఉంది.





ఆర్టీపీపీ- ప్రొద్దుటూరు రహదారిపై ఆరబోసిన వరి ధాన్యం

కనీస సౌకర్యాలు కల్పించండి



లావనూరులో ఎండలో ఉపాధిహామీ పనులు చేస్తున్న కూలీలు

కొండాపురం : వేసవి ఉష్ణోగ్రతలు మండిపోతున్నాయి. పగటి ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలను దాటేశాయి. రానున్నరోజుల్లో ఎండలు మరింత తీవ్రమయ్యే పరిస్థితి ఉంది. ఈ పరిస్థితుల్లో ఉపాధి హామీ పథకం పనులు చేసే కూలీలకు పనిచేసే ప్రదేశాల్లో అధికారులు కనీస సౌకర్యాలు కల్పించడం లేదు. దీంతో మండుటెండలో పనులు చేయలేక కూలీలు ఇబ్బందులు పడుతున్నారు. కాసేపు విశ్రాంతి తీసుకుందామన్నా నీడ లేదు. మంచినీటి సౌకర్యం కల్పించలేదు. సీసాల్లో తీసుకెళ్లిన నీళ్లు అయిపోతే దాహార్తి తీర్చుకునేందుకు దిక్కులు చూడాల్సిందే.. ఇప్పటికైనా పనిప్రదేశంలో సౌకర్యాలు కల్పించాలని ఉపాధికూలీలు కోరుతున్నారు. వ్యవసాయ పనులకు వెళ్తే రోజుకు రూ.500 వస్తోందని, ఉపాధి పథకంలో పనికి తగ్గ వేతనం అందడంలేదన్నారు. కూలీలకు 200 పనిదినాలు కల్పించడంతోపాటు కనీస వేతనం రూ.500 అందేలాచూడాలని వేసవి భత్యాన్ని ఇవ్వాలని కోరుతున్నారు. మహాత్మగాంధీ ఉపాధి హామీ పథకంలో ఉపాధి కూలీలకు ఎండనుంచి రక్షణ కల్పించేందుకు కాసేపు విశ్రాంతి తీసుకునేలా షామియానాలు ఎర్పాటు చేయాలి. టార్పాలిన్ పట్టలు ఇవ్వాలి ఈ ఏడాది ఇప్పటి వరకు నూతన టార్పాలిన్ కవర్లు ఇవ్వలేదు. కూలీలకు ప్రథమ చికిత్స కిట్లు కూడా అందుబాటులో లేవు. దీంతో పనిప్రదేశంలో కూలీలు గాయపడితే ప్రాథమిక చికిత్స చేయలేని పరిస్థితినెలకొంది. వడదెబ్బ బారినపడకుండా కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలి. మజ్జిగ అందజేయాలి. 5 కి.మీ. దాటితే ప్రభుత్వం ప్రయాణ ఖర్చును అందజేస్తుందని అధికారులు చెబుతున్నారు కానీ చెల్లించడం లేదని కూలీలు వాపోతున్నారు.

భక్తి శ్రద్ధలతో మట్టల ఆదివారం



ఈత మట్టలతో ఊరేగింపుగా వెళ్తున్న క్రైస్తవులు

కమలాపురం : పట్టణంలోని సీఎస్ఐ, టీసీసీ, తెలుగు మండల సభ, ఆర్‌సీఎం, మన్నా తదితర చర్చీలలో మట్టల ఆదివారంను భక్తి శ్రద్ధలతో నిర్వహించుకున్నారు. ఆదివారం స్థానిక సీఎస్ఐ టౌన్ చర్చిలో రెవరెండ్ యు.. సాల్మోన్‌బాబు ఆధ్వర్యంలో సంఘ సభ్యులు, యువతీ యువకులు, బాల బాలికలు ఖర్జూరపు, ఈత మట్టలు చేతబట్టి పుర వీధులలో ఏసు క్రీస్తుకు జేజేలు చెబుతూ ర్యాలీ నిర్వహించారు. ఈస్టర్‌కు ముందు వచ్చే ఆదివారంను మట్టల ఆదివారంగా క్రైస్తవులు నిర్వహించుకుంటారని భక్తులకు సందేశం అందించారు. అనంతరం ప్రేమ విందు ఏర్పాటు చేశారు. అలాగే టీసీసీ టౌన్ చర్చ్, సీలోహం, జెరూషలేము తదితర చర్చీలలో ఆయా పాస్టర్ల ఆధ్వర్యంలో మట్టల ఆదివారం వేడుకలను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.

ముద్దనూరులో..

ముద్దనూరు : గుడ్‌ఫ్రైడే పండుగ ముందుగా వచ్చే ఆదివారం నాడు నిర్వహించే (పామ్‌సండే)మట్టల ఆదివారం పండుగను క్రైస్తవులు ఘనంగా నిర్వహించారు. ఆదివారం మండలంలోని పలు చర్చిలలో క్రైస్తవులు భక్తి గీతాలను ఆలపిస్తూ మట్టలు చేతబట్టుకుని వీధుల్లో తిరిగారు. స్థానిక సీఎస్ఐ, ఆర్‌సీఎం,ఎల్ఎం కాంపౌండ్‌లలో ఆయా చర్చిల ఫాస్టర్లు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి మట్టల ఆదివారం ప్రాముఖ్యాన్ని వివరించారు. కార్యక్రమంలో చర్చి ఫాస్టర్లు రెవరెండ్ జెడీ వినయ్ కుమార్, రెవరెండ్ ప్రసన్న సంతోష్‌కుమార్, ఫాదర్ మరిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఉరుసు మహోత్సవం

పెద్దముడియం : మండలంలోని పెద్దపసుపుల గ్రామంలో శ్రీ గుమ్మటం స్వామి ఉరుసు మహత్సవాలు రెండు రోజుల పాటు ఘనంగా జరిగాయి. రెండు రోజుల పాటు జరిగిన ఈ ఉరుసు మహోత్సవాలకు పెద్దసంఖ్యలో భక్తులు హాజరై గమ్మటం స్వామి దర్గాను సందర్శించి పార్థనలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. నిర్వాహకులు భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. రాత్రికి హైదరాబాద్ రేలారే రేలారే వారిచే సాంస్కృతిక కార్యక్రమం నిర్వహించారు. అనంతరం స్వామి వారి జెండాకు గ్రామోత్సవం నిర్వహించారు.

విందులో..



విందులో పాల్గొన్న సతీష్‌కుమార్‌రెడ్డి, రమేష్‌కుమార్‌రెడ్డి

చక్రాయపేట : మండలంలోని ఎర్రబొమ్మనపల్లె, సిద్దారెడ్డిగారిపల్లెల్లో ఆదివారం జరిగిన విందు కార్యక్రమంలో వైఎస్ఆర్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి ఎస్.వి.సతీష్‌కుమార్‌రెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి ఆర్.రమేష్‌కుమార్‌రెడ్డిలు పాల్గొన్నారు. సిద్దారెడ్డిపల్లెకు చెందిన మేకల సుబ్బరాయుడు, ఎర్రబొమ్మనపల్లె సర్పంచ్ లక్షుమయ్యలు తమ మనుమల పుట్టువెంట్రుకల సందర్భంగా విందు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో సతీష్‌రెడ్డి తనయుడు రోహన్ నాగిరెడ్డి, జడ్పీటీసీ శివప్రసాదరెడ్డి, జిల్లా కార్యదర్శి ఈశ్వరరెడ్డి, యూత్ కన్వీనర్ రామాంజ నేయరెడ్డి, నేతలు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

అక్రమవసూళ్లు చేసే వారిపై చర్యలు తీసుకోండి



సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర లారీ అసోసియేషన్ అధ్యక్షుడు

పులివెందుల రూరల్ : రాష్ట్ర వ్యాప్తంగా లారీల యజమానులు, డ్రైవర్ల నుంచి అక్రమ మసూళ్ల చేసే వారిపై చర్యలు తీసుకోవాలని రాష్ట్ర లారీ అసోసియేషన్ ప్రెసిడెంట్ మహారధి, సెక్రటరీ చలపతిరావులు కోరారు. ఆదివారం కదిరి రోడ్డులోని విజయ్ ఫంక్షన్ హాలులో లారీ యజమానులు, డ్రైవర్లు, క్లీనర్లతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వారం రోజుల క్రితం పులివెందుల పట్టణంలోని లారీ గేటు విషయంపై లారీ డ్రైవర్‌ను గేటు వసూల్ చేసే వారు కొట్టడం జరిగింది. వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అర్బన్ సీఐ, మున్సిపల్ అధికారులకు వినతిపత్రాలు అందజేశారు. నమత అసోసియేషన్ సహకరంతో బీబీఎస్సాఆర్ ట్రాన్స్ పోర్టు ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. లారీ యజమానులు, డ్రైవర్లు, క్లీనర్లు తమ సమస్యలకోసం పోరాటాలు చేయాలని పిలుపినిచ్చారు. కార్యక్రమంలో బీవీఎస్సాఆర్ ట్రాన్స్ పోర్టు అధినేత సుబ్బారెడ్డి, మధుసుధన్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ సర్దార్‌ఉసేన్, ఆలిండియా కాంగ్రెస్ ప్రెసిడెంట్ ఈశ్వరరావు, మదనపల్లె లారీ అసోసియేషన్ అధ్యక్షుడు, మాపీరా, అసోసియేషన్ సభ్యులు, డ్రైవర్లు, క్లీనర్లు పాల్గొన్నారు.

ధ్యానంపై అవగాహన పెంపొందించుకోవాలి



ధ్యానం గురించి వివరిస్తున్న బ్రహ్మశ్రీ కళాధర్‌రెడ్డి

వేంపల్లె : ధ్యానంపై అవగాహన పెంపొందించుకోవాలని ధ్యాన బుద్ధ హిమాలయ యోగి బ్రహ్మశ్రీ కళాధర్ రెడ్డి తెలిపారు. ఆదివారం స్థానిక శ్రీ చైతన్య హైస్కూల్ ఆవరణలో పౌర్ణమి ధ్యానసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ ఆత్మజ్ఞానం మనిషి జీవన ప్రమాణానికి మార్గదర్శకం అనే అంశంపై స్పష్టతతో బోధన ఇచ్చారు. ధ్యానం ద్వారా ఎలా మనస్సు ప్రశాంతంగా ఉండగలదో ఆత్మ విశ్వాసం పెరిగితే జీవితమే ఎలా మారుతుందో తన అనుభవంతో క్లుప్తంగా వివరించారు. అనంతరం పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన ముత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా బ్రహ్మశ్రీ కళాధర్‌రెడ్డిని సన్మానించారు. కార్యక్రమంలో వేంపల్లి పిరమిడ్ బృందం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

వైఎస్ పేరు తీసివేయడం బాధాకరం

పులివెందుల రూరల్ : పులివెందుల ప్రాంతంలోని ప్రతి నిరుపేదకు నాణ్యమైన వైద్యం అందించాలనే లక్ష్యంతో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పేరుతో మెడికల్ కళాశాలలను ఏర్పాటు చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం మెడికల్ కళాశాలకు ఉన్న వైఎస్ఆర్ పేరును తొలగించడం బాధాకరం. ఈ కళాశాలకు కేంద్రం 50 సీట్లు కూడా కేటాయించింది. ఈ మెడికల్ సీట్లను కూడా కూటమి ప్రభుత్వం రద్దు చేయించింది. ఈ సందర్భంగా వివిధ సంఘాల నాయకులు, రాష్ట్ర రెడ్డి కమ్యూనిటీ డెవలప్‌మెంట్ అధ్యక్షుడు సురేంద్రరెడ్డి ఒక ప్రకటనలో మెడికల్ కళాశాలకు ఉన్న వైఎస్సార్ పేరును తొలగించడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కూటమి నాయకులు చేస్తున్న పనులను ప్రజలు గమనిస్తూనే ఉన్నారన్నారు.

ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ప్రభుత్వం మెడికల్ కళాశాలకు వైఎస్సాఆర్ పేరు పెట్టకపోతే రెడ్డి సామాజిక వర్గంతో నిరసన కార్యక్రమాలు చేపడతామన్నారు.

మానవత స్వచ్ఛంద సంస్థ డైరీ ఆవిష్కరణ



మానవత సంస్థ డైరీని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్సీ, మున్సిపల్ చైర్మన్ తదితరులు

పులివెందుల టౌన్ : పట్టణంలోని ఫెన్షనర్స్ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆత్మీయ సేవా కార్యక్రమంలో ఎమ్మెల్సీ రాంగోపాల్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్‌లు సంస్థ డైరీని ఆవిష్కరించి మాట్లాడారు. మానవత స్వచ్ఛంద సేవాసంస్థ చేస్తున్న సేవలను కొనియాడారు. పులివెందులలో సొంత స్థలం మంజూరుకు ప్రభుత్వం నుండి అనుమతులు మంజూరు అయ్యేలా కృషి చేస్తానని.. సొంత భవనం నిర్మాణానికి తన వంతు సహాయంగా నిధులు అందిస్తానని హామీ ఇచ్చారు. మున్సిపల్ చైర్మన్ భవన నిర్మాణంనకు సహకరిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మానవత చైర్మన్ డి.వి.కొండారెడ్డి, మానవత గౌరవ డైరెక్టర్స్, అడ్వైజర్స్, శాశ్వత సభ్యులు, విశిష్ట దాతలు, మానవత సభ్యులు పాల్గొన్నారు.

ఉరుసు ఉత్సవంలో పాల్గొనాలి



శిష్యులతో మాట్లాడుతున్న పీఠాధిపతి

జమ్మలమడుగు : పట్టణంలో మేనెలలో ప్రారంభమయ్యే సయ్యద్‌షా బడేగొస్‌పీరా ఖాద్రీ 93వ ఉరుసు మహోత్సవాన్ని ప్రతి ఒక్కరు పాల్గొన్ని విజయవంతం చేయాలని ఆస్తానయే గొసియా పీఠాధిపతి సయ్యద్‌షా గొస్‌పీరాఖాద్రీ తెలిపారు. ఆదివారం ఆస్థానయే గొసియాలో పీఠాధిపతి తన శిష్యులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించి మాట్లాడారు. పదిరోజుల పాటు సాగే ఈ మహోత్సవంలో పేద ముస్లిం పిల్లలకు ఖత్నా(వడుగులు) ఆయుర్వేద వైద్యంతోపాటు, సర్వమత సమ్మేళనం వంటి కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. పీఠాధిపతిగా మరోకరికి బాధ్యతలు అప్పగించడంతోపాటు మిగిలిన వారికి ఏఏ బాధ్యతలు అప్పగించాలో మే 10వ తేదీన శిష్యులతో చర్చిస్తామన్నారు. మే 1వ తేదీన నిషాన్‌తో ప్రారంభమై, 9వ తేదీన గంథం, 10వ తేదీన ఉరుసు మహోత్సవం ఉంటుందన్నారు. ఉరుసురోజు గొప్ప ఖవ్వాలిపోటీ ఉంటుందన్నారు. కార్యక్రమంలో పీఠాధిపతి తనయుడు సయ్యద్‌షా తాహీర్ పీరాఖాద్రీ, అధ్యక్షుడు మహమ్మద్ గౌస్, జహంగీర్, రజాక్, సలాం తదితరులు పాల్గొన్నారు.

దుస్తుల పంపిణీ

కడప కార్పొరేషన్: నిరుపేదలకు దుస్తులు పంపిణీ చేయడం సంతోషమని మాజీ డిప్యూటీ సీఎం అంజద్‌బాషా అన్నారు. స్థానిక జెడ్పీ ఆవరణలోని ప్రేమాలయం వసతి గృహంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి మాజీ డిప్యూటీ సీఎం అంజద్ బాషా హాజరై పూలే, అంబేద్కర్, జగ్జీవన్‌రాంల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహనీయులు చూపిన బాటలో నడుస్తూ రాజ్యాంగం కల్పించిన హక్కులు కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు.

విద్యార్థులకు విలువలతో కూడిన విద్యనందించాలి

కడప ఎడ్యుకేషన్: విద్యార్థులకు విలువలతో కూడిన విద్య అందించాలని కడప ఎంఈఓ దిద్దకుంట గంగిరెడ్డి పేర్కొన్నారు. కడప నగర శివారులోని ఫాతిమా కళాశాల వద్ద ఉన్న మోంటిస్సోరి జగతి ఇంటర్నేషనల్ స్కూల్స్ వార్షికోత్సవం కరస్పాండెంట్ లేవాకు నితీష్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ పోటీ ప్రపంచంలో విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. వైవీయూ మాజీ పాలకమండలి సభ్యుడు శ్రీహరి, డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ సుబ్బారెడ్డి, డీసీసీ బ్యాంకు మాజీ సీఈఓ లేవాకు రఘునాథరెడ్డి, పీఆర్‌ఆర్ఎం ఫార్మసీ కళాశాల ప్రొఫెసర్ డాక్టర్ సలోమి మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు నైతిక విలువల గురించి తెలియ చేయాలన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం



అప్పటి ఉపాధ్యాయులతో పూర్వ విద్యార్థులు

లింగాల : స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలలో 1982-83 విద్యా సంవత్సరం పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం నిర్వహించారు. గత అనుభావాలను గుర్తుచేసుకున్నారు. ప్రస్తుతం వ్యవసాయ, ఉద్యోగ వ్యాపార రంగాలలో స్థిరపడిన వారి యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అదే బ్యాచ్‌కు చెందిన గంగిరెడ్డి హిందీ ఉపాధ్యాయుడిని ఘనంగా సన్మానించారు. అనంతరం విందులో పాల్గొన్నారు.

కొండాపురంలో..

కొండాపురం : మండలంలోని దత్తాపురం జెడ్పీ ఉన్నతపాఠశాలలో ఆదివారం 2007-08 సంవత్సర పదో తరగతి బ్యాచ్ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. 17 ఏళ్ల తర్వాత కలుసుకుని ఒకరికొకరు యోగక్షేమాలు తెలుసుకున్నారు. నాడు గురువులు నేర్పిన క్రమశిక్షణ చదువుతో ఈ రోజు వివిధ స్థాయిల్లో ఉన్నామని తెలిపారు.

ఈ సందర్భంగా తమకు పాఠాలు చెప్పిన గురువులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో అనాటి రిటైర్డ్ ప్రదానోపాధ్యాయుడు ఎస్.చంద్రశేఖర్‌రావు ప్రస్తుత ప్రధానోపాధ్యాయుడు ఎం.రేణుకరెడ్డి, ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.



కొండాపురం : ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు, గురువులు

ఉత్సాహ భరితంగా హనుమాన్ ర్యాలీ



ఆర్టీసీ బస్టాండు రోడ్డులో బైక్ ర్యాలీ



హనుమాన్ ఫ్లెక్సీతో భక్తులు

కడప కల్చరల్: కడప నగరంలో ఆదివారం సాయంత్రం హనుమాన్ ర్యాలీ ఉత్సాహ భరిత వాతావరణంలో నిర్వహించారు. స్థానిక మున్సిపల్ మైదానంలోని రాజరాజేశ్వరీదేవి ఆలయంలోని ఆంజనేయస్వామి ఆలయం వద్ద తొలుత హిందూ సంఘాల ప్రముఖులు, యువజన సంఘాల ప్రతినిధులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కాషాయ జెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. జై శ్రీరామ్...జై హనుమాన్...నినాదాలతో కడప అన్నమయ్య సర్కిల్ నుంచి శంకరాపురం, అప్సర మీదుగా ఆర్టీసీ బస్టాండు, ఎర్రముక్కపల్లె, నబీకోట,మరియాపురం, బిల్టప్ సర్కిల్, ప్రధాన కూడళ్ల నుంచి పాత బస్టాండులోని గాలిదేవర ఆంజనేయ స్వామి ఆలయం వద్దకు ర్యాలీ చేరుకుంది. ర్యాలీలో పాల్గొన్న వారు అక్కడ పూజలనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. జనం పెద్ద ఎత్తున తరలిరావడంతో ర్యాలీ కాషాయ జెండాలతో నిండిపోయింది. ప్రతి మోటారు బైక్‌పై జై శ్రీరామ్ పతాకాలు రెపరెపలాడాయి. ప్రత్యేక వాహనంపై హనుమంతుడి ఫ్లెక్సీతో యువత నినాదాలు చేస్తూ ర్యాలీలో సాగింది. పలువురు మహిళలు బైక్ నడుపుతూ ర్యాలీలో పాల్గొన్నారు.

శిల్పారామంలో సాంస్కృతిక ప్రదర్శనలు



పులివెందుల టౌన్ : స్థానిక శిల్పారామంలో ఆదివారం సాయంత్రం ఆటవిడుపు కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. జీవనజ్యోతి హైస్కూల్ చిన్నారులచే శాస్త్రీయ, జానపద నృత్య ప్రదర్శనలు సందర్శకులను ఆకట్టుకున్నాయి. జానపద, సినీ పాటలకు చిన్నారులు నృత్యప్రదర్శనలు నిర్వహించారు. కార్యక్రమంలో శిల్పారామం పరిపాలనాధికారి విశ్వనాథరెడ్డి పర్యవేక్షించారు.